# గాజువాక నియోజవర్గ వైసీపీ ఇన్చార్జ్ దేవన్ రెడ్డి కి జన్మదిన వేడుకలు





**కూర్మన్నపాలెం : పెన్ పవర్, అక్టోబర్ 26:**జీవీఎంసీ 87 వార్డు అధ్యక్షుడు, సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు బొడ్డ గోవింద ఆధ్వర్యంలో దేవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా 87 వార్డు నుంచి అభిమానులు కార్యకర్తలు నాయకులు కలిసి వెళ్లి గజమాల మరియు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ దేవన్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని అలాగే ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఇష్ట దైవంతో ప్రార్థిస్తున్నామని అన్నారు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని మంచి పదవులు రావాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని వారు అన్నారు 87 వార్డు సీనియర్ నాయకులు అధ్యక్షుడు మరియు యూత్ నాయకులు మహిళ నాయకులు అభిమానులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి దేవన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ యొక్క కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొడ్డ గోవింద్,గాజువాక బీసీ సెల్ అధ్యక్షుడు చిత్రాడ వెంకటరమణ,జిల్లా సెక్రటరీ ఎన్నేటి. రమణ,సీనియర్ నాయకులు ముద్దపు దామోదర్,సోషల్ మీడియా ప్రెసిడెంట్ పిన్నింటి. సంతోష్,వైయస్ఆర్సీపీ జిల్లా వాణి విభాగ కార్యదర్శి దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, బొడ్డ వెంకట సూరి, బొడ్డ సన్యాసిరావు, బడగల రాము,ప్రగడ శంకర్రావు, కె.వి నారాయణ, గున్న రామారావు, దాక. సత్తిబాబు,టి నారాయణరావు,బి. సీతారామరాజు, జె. బాబ్జి, టి అప్పారావు , ప్రగడ గోవిందరాజులు, దొడ్డి కనక రాజు, కాంద్రేగుల కనకలక్ష్మి , కర్ణం లక్ష్మి, గాలి రమణమ్మ,గాలి. నూకరాజు , మురళి,బండి. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పిపిపి విధానంతో అభివృద్ధి చేస్తున్న వైద్య కళాశాలలపై విష ప్రచారం చేస్తున్న వైసీపీని తిప్పి కొట్టండి : ప్రసాదుల శ్రీనివాస్



**గాజువాక:పెన్ పవర్, అక్టోబర్ 26:** పిపిపి మోడల్ లో నిర్మించే మెడికల్ కాలేజీల్లో ఫ్రీ సీట్లు పెరుగుతాయని ఏపీఐఐసి డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు..గాజువాక నియోజకవర్గం తెలుగు యువత ఆధ్వర్యంలో గాజువాక టీడీపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీపీపీ పై గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ. పేదల పిల్లలు డాక్టర్లు కావాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపీపీ విధానాన్ని వైకాపా తప్పు ద్రోవ పడుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఏనాడూ పట్టించుకోని జగన్ మోహన్ రెడ్డి వైద్య కళాశాలలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు . పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే ఓర్వలేక విషయం చిమ్ముతుందన్నారు.పీపీపీ మోడల్ లో పేద పిల్లలకు కళాశాలలలో ఫ్రీ సీట్లు పెరుగుతాయని,విద్యార్థులకు డాక్టర్ అయ్యే కలను నెరవేర్చుకొనే అవకాశాన్ని వైకాపా చెడగొట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.సమావేశంలో 65వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు గణపతి, ములకలపల్లి పెంటయ్య,నాయకులు పల్లా కుంచరావు, వియ్యపు కొండబాబు, ముత్యాలు,వురుకూటి అప్పారావు, సాయి, రమేష్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులు భారీ వర్షాలు..! ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

* తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు హెచ్చరిక



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 26**:రాబోయే మూడు రోజుల పాటు ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు సూచించారు.జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రజల భద్రత కోసం రెవిన్యూ విభాగం, పోలీసు శాఖ, స్థానిక సంస్థలు తగు చర్యలు చేపట్టాయని ఆయన తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన పక్షంలో తక్షణ సహాయం కోసం ప్రజలు తమ గ్రామ వీఆర్వోలను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఇకపోతే, వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రెవిన్యూ శాఖ సిబ్బందికి ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని, అందరూ తమ తమ హెడ్క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని తహసీల్దార్ ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు నదులు, వాగులు, చెరువులు వంటి ప్రమాద ప్రాంతాలకు దూరంగా ఉండాలని, వర్షాల సమయంలో పిల్లలను బయటకు వెళ్లనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహెూ జ్వాల " కామ్రేడ్ గోడ్డేటి దేముడు"

అరకు మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 26:**గిరిజన ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రధాన ద్యేయంగా పనిచేసిన మహెూజ్వాల కామ్రేడ్ గోడ్డేటి దేముడు అని ఆయన కుమార్తె అరకు మాజీ, ఎంపీ ,వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోడ్డేటి మాధవి అన్నారు. ఆదివారం మండలంలో వెలగల పాలెం గ్రామంలో గోడ్డేటి దేముడు స్మృతి వనములో దేవుడు 10వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి మాట్లాడుతూ...చింతపల్లి నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి గిరిజన మైదాన ప్రాంత ప్రజల్లో గుండెల్లో దేవుడై నిలిచి ఉన్నారని అన్నారు. దేవుడు మరణించి పదేళ్లు అయిన జనం మధ్యలో ఉన్నట్లు ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతంలో అనేక భూ పోరాటాలు చేసి వేలాదిమంది గిరిజనుల బ్రతుకుల్లో వెలుగులు నింపిన వ్యక్తిని కొనియాడారు. ఆయన కుమార్తెగా పుట్టడం తాము చేసుకున్న అదృష్టమని అభిప్రాయపడ్డారు అనంతరం అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు మాట్లాడుతూ... దారిద్ర రేఖ దిగువనున్న వారి బ్రతుకులలో వెలుగులు నింపేందుకు పోరాటాలు చేసినప్పుడే నిస్వార్థ నాయకుడైన గోడ్డేటి దేవుడికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని అన్నారు. ముందుగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, రామనాపల్లి ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి, అనకాపల్లి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు గురు బాబు, మాజీ సర్పంచులు గుమ్మ రాంబాబు, నీలపు సూరిబాబు, నానాజీ, ఉద్యోగులు ఉపాధ్యాయులు, గోడ్డేటి దేముడు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



ఎంపీపీ బోయిన కుమారి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 26:**ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం గూడెం కొత్త వీధి మండల పరిధిలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో మొండిగడ్డ పంచాయతీ గింజంగి,తోటల గొంది గ్రామాలలో ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొని "ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం చేయవద్దు! ప్రజల హక్కులను రక్షించండి!" అంటూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ ప్రియాంక వార్డ్ సభ్యులు, పంచాయతీ అధ్యక్షులు జి.సత్తి బాబు,ఉపాధ్యక్షులు లక్ష్మణ్,నాయకులు జర్త బాలన్న, వెంకట్, ఎల్. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పేద విద్యార్థులకు వరమని, వాటిని ప్రైవేట్ రంగానికి అప్పగించడం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

## సాంకేతిక కారణాలతో పిఎం జన్మన్ గృహాలు బిల్లులు నిలుపుదల

గృహనిర్మాణ సంస్థ జీకే వీధి ఏఈ పసుపులేటి లక్ష్మీ విమల



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 25**:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగ స్వామ్యంతో అమలు జరుగుతున్న పథకం ప్రధాన జనజాతి న్యాయ మహాన్ అభియాన్ (పీ ఏం జన్మన్) పథకంలో జిల్లావ్యాప్తంగా 3480 లబ్ధిదారులకు సంబంధించి సాంకేతిక కారణం దృష్ట్యా గృహాలు మొదలు పెట్టడానికి సాధ్యపడటంలేదని గృహనిర్మాణ సంస్థ గూడెం కొత్త వీధి ఏఈ పసుపులేటి లక్ష్మీ విమల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సాంకేతిక సమస్య పరిష్కరించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ద్వారా లేఖ ద్వారా కేంద్ర ఆర్భుత్వానికి నివేదించడం జరిగిందనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సాంకేతిక సమస్య పరిష్కరించిన వెంటనే పైన పేర్కొన్న లబ్ధిదారులందరికీ గృహాలు మంజూరు కానున్నాయి. కావునా సాంకేతిక సమస్య ఉత్పన్నం అయినా లబ్ధిదారులు ఎట్టి పరిస్థితిలో ఆందోళన చెందనవసరం లేదని ఆమె తెలియజేశారు. ప్రస్తుతం అమలు లో ఉన్న ప్రగతిలో ఉన్న లబ్ధిదారులు కూడా ఈ నెల8 వ తేదీ నుండి పరిపాలన సంబంధిత సాంకేతిక కారణం దృష్ట్యా ప్రభుత్వం బిల్లులు నిలుపుదల చేసి ఉందని ఈ సాంకేతిక లోపాలను లబ్ధిదారులు గమనించాలని విజ్ఞప్తి చేసారు.

## భీంపోలు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యార్థిని మృతి

**అనంతగిరి అక్టోబర్ 26 పెన్ పవర్** అనంతగిరి మండలం భీంపోలు పంచాయతీ లోగల గిరిజన సంక్షేమ అశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న సమిరెడ్డి అంజలి(11) అనారోగ్యంతో శనివారం సాయంత్రం మృతి చెందింది. ఎలా మృతి చెందిందో పూర్తి విచారణ విద్యాశాఖ అధికారులు పాఠశాలలో చేపట్టాల్సి ఉంది. పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగానే చనిపోయినట్టు తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు పూర్తిగా ఎంక్వైరీ చేసి తల్లి దండ్రులకు న్యాయం చేయాలని కొన్ని స్వచ్ఛంద సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి

## మొంథా తుఫాన్ తో జాగ్రత్త సుమీ!

కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 26** :మొంథా తుఫాన్ తో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ మండల వాసులకు హెచ్చరికలు జారీ చేశారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు ఎవరు కొండవాగులు, నదులు చెరువులు వంటి ప్రదేశాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ తుఫాను మూడు రోజులు పాటు దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు రాత్రి సమయాల్లో ప్రయాణాలు రద్దు చేసుకోవాలని తెలిపారు. తుఫాన్ ప్రభావంతో భయంకరమైన గాలులు వర్షం వచ్చే సమయాల్లో విద్యుత్తు స్తంభాలు, పాడుబడిన భవనాలు, భారీ వృక్షాలు దగ్గర నిలబడి ఉండకూడదన్నారు. మండల ప్రజలకు ఎటువంటి అత్యవసర సమయాల్లోనైనా సహాయం కొరకు కొయ్యూరు పోలీస్ స్టేషన్ కి 9440904241 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## వారపు సంతలో వాహన తనిఖీలు...!



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 26** : మండల కేంద్రమైన వారపు సంతలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. ఆదివారం రాజేంద్రపాలెం వారపు సంతలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితులను ఆరా తీసి విడిచిపెడుతున్నారు. అలాగే తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని వాహన చోదకులకు సూచిస్తున్నారు. మైనర్ డ్రైవింగ్ వద్దని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహన చోదకులకు హెచ్చరించారు. అలాగే వారపు సంతకు వచ్చిన గిరిజనులకు రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ సూచించారు.

## ఉత్తమ కాఫీ రైతు అవార్డు అందుకున్న అడపా లక్ష్మి



సేంద్రియ పద్ధతిలో కాఫీ సాగు
మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చేతుల మీదుగా సన్మానం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 26**:సేంద్రియ పద్ధతిలో కాఫీ సాగు చేస్తూ ఆదర్శంగా నిలిచిన అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం, జర్రెల పంచాయతీకి చెందిన నిట్టమామిడి పాలెం గ్రామానికి చెందిన కాఫీ రైతు అడపా లక్ష్మికి ప్రతిష్ఠాత్మకమైన "ఉత్తమ కాఫీ రైతు అవార్డు" లభించింది. ఈ అవార్డును పద్మశ్రీ ఐ.వి. సుబ్బారావు రైతు నేస్తం మరియు ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్తంగా రెండు తెలుగు రాష్ట్రాలలో సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో మెరుగైన పంటలు పండిస్తున్న రైతులకు ప్రదానం చేస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఆదివారం హైదరాబాద్‌లోని స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడపా లక్ష్మికి అవార్డును అందజేసి అభినందించారు. సేంద్రియ పద్ధతిలో కాఫీ సాగు చేసి ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచిన అడపా లక్ష్మి కృషిని పలువురు ప్రశంసించారు.

# జీకే వీధి సీఐ వరప్రసాద్ కొనసాగించాలని గిరిజన నాయకుల డిమాండ్

**ప్రజల సమస్యల పట్ల మమేకమైన సేవలను ప్రశంసిస్తూ కొనసాగింపును కోరుతున్నారు**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి సిఐ వరప్రసాద్ ను జీకే వీధి సీఐగా కొనసాగించాలని తెలుగుదేశం పార్టీ (తెదేపా) మరియు సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.గిరిజన గ్రామాలలో సకాలంగా ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని ఉన్నతాధికారులకు సమయానుగుణంగా పరిష్కరించడంలో విశేష కృషి చేసినందుకు అయన సేవలను కొనియాడారు. ముఖ్యంగా రహదారుల పునరుద్ధరణ, మండల కేంద్రం ఏర్పాటుకు చక్కని సూచనలు ఇవ్వడం వంటి అంశాల్లో వరప్రసాద్ నాయకత్వం కనిపించిందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన అధికారులు కొంత ఇబ్బందులు కలిగించవచ్చని ఆందోళన వ్యక్తం చేసి, వరప్రసాద్ కనీసం మరొక ఆరు నెలలపాటు జీకే వీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కొనసాగాలని కోరారు.ఈ డిమాండ్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి, తెదేపా నాయకులు పోతురాజు కృష్ణ, భైశెట్టి సుందర్రావు, తగ్గి చంటిబాబు, సీపీఐ మండల కార్యకర్త కవర్ల భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# దారకొండను మండలంగా ఏర్పాటు చేయాలి-గిరిజనుల భారీ ర్యాలీ

- అభివృద్ధి, పరిపాలనకు దారకొండ ప్రత్యేక మండలం అవసరం
- స్థానికులు, నాయకులు డిమాండ్




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 26**:అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం దారకొండలో ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక హనుమాన్ జంక్షన్ నుంచి వినాయక గుడి వరకు వివిధ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు, గిరిజన రైతులు, సంఘాల నాయకులు నినాదాలు చేసుకుంటూ ర్యాలీలో పాల్గొన్నారు.దారకొండ, దుప్పులువాడ, గుమ్మిరేవుల, సీలేరు పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ర్యాలీలో చేరారు. ఘాట్ రోడ్డులో ప్రయాణించడం కారణంగా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలు ఆవేదనతో వ్యక్తం చేశారు.దారకొండను మండల కేంద్రంగా ఏర్పాటుచేస్తే పంచాయతీల ప్రజలకు పరిపాలన, అభివృద్ధి, అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుంది. కొత్త మండలంతో ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని, కూటమి ప్రభుత్వం, అధికారులు తక్షణమే ఈ నిర్ణయం తీసుకోవాలని నాయకులు, ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల సాధన కమిటీ అధ్యక్షులు శోభ జగన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి, దారకొండ టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పోతురాజు కృష్ణారావు, దారకొండ ఎంపీటీసీ మాడి రామన్న, పోత్తూరు రాంబాబు, జోరంగి వెంకటరమణ, జర్రెల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బల్ల రాంబాబును పరామర్శించిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే





**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 26 :** స్థానిక పెందుర్తి మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్, వెన్నుపూస సమస్యతో బాధపడుతున్న సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బల్ల రాంబాబుని ఆయన గౌతమ్‌నగర్ నివాసంలో పరామర్శించారు. రాంబాబు ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ "రాంబాబు పార్టీకి అంకితభావంతో సేవలందించిన సీనియర్ నాయకుడు. ఆయన త్వరగా కోలుకొని ప్రజాసేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు కోడిగుడ్ల దేవి, జీవీఎంసీ 94వ అధ్యక్షులు తమర్ల నర్సింగ్ రావు, సాంబ, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను, మాజీ సింహాచలం ట్రస్ట్ సభ్యులు సూరిశెట్టి సూరిబాబు, కోతన రామకృష్ణ, నరవ బుజ్జి, బి. కనకరాజు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్ కుమార్, జతిన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. రాంబాబు దీర్ఘకాల పార్టీ సేవలను గుర్తుచేసుకుంటూ నాయకులు ఆయన త్వరితగతిన ఆరోగ్యంగా మారాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమం ప్రాంతీయ నాయకత్వంలో చైతన్యాన్ని కలిగించిందని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## కార్మికుల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ స్పందన



**రాంపురం, పెన్ పవర్, అక్టోబర్ 26 :** దువ్వాడ వి-సెజ్ పరిధిలో పనిచేస్తున్న సినర్జీస్ కాస్టింగ్స్ కంపెనీ కార్మికులు తమ సమస్యలను వివరించే వినతిపత్రాన్ని ఈ రోజు రాంపురంలోని మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కి సమర్పించారు. కార్మికులు తమ జీతభత్యాలు, బోనస్‌లు, పిఎఫ్ చెల్లింపులు మరియు ఇతర కార్మిక హక్కులతో సంబంధించిన అంశాలపై ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. గత కొంత కాలంగా కంపెనీ యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, పలు సార్లు విజ్ఞప్తి చేసినా సమస్యలు పరిష్కారం కానందున ఈ చర్యకు దిగామని వారు తెలిపారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అదీప్ రాజ్ కార్మికుల ఆవేదనను శ్రద్ధగా విని, వారి పోరాటానికి పూర్తి సంఘీభావం ప్రకటించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తాను అన్ని విధాలుగా మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, "కార్మికుల శ్రమే పరిశ్రమల బలం. వారి హక్కులు రక్షించబడాలి. అవసరమైతే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. వినతిపత్రం సమర్పణలో కార్మిక నాయకులు జగన్, వెంకట అప్పారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కూడా కోరారు.

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**రచ్చబండ కార్యక్రమం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్**





**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 26** :చిన్నముషిడివాడ జంక్షన్‌లో జీవీఎంసీ 97వ వార్డు అధ్యక్షులు మెంటి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ "ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించాలనే ప్రయత్నం పేదలపై అన్యాయం. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు, పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్య దూరమవుతోంది. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలు, పార్టీలు తేడా లేకుండా అందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. అతను నియోజకవర్గంలో త్వరలో నిర్వహించబోయే ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీఈసీ సభ్యులు శర్గడం చిన్న అప్పలనాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు మరియు పరవాడ జడ్పీటీసీ పైలా సన్యాసిరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడిగుడ్ల దేవిసాంబ, సీనియర్ నాయకులు గండి రవికుమార్, పరవాడ వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, వార్డు అధ్యక్షులు తమర్ల నర్సింగ్, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను, కోన రామారావు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు సురిశెట్టి సూరిబాబు, గొల్లవిల్లి శ్రీనివాస్, బోరయ్య, ఎడ్ల నాయుడు, ఐడి బాబు, మొపాడా చందు, మల్లువలస సన్నీ, డి.ఎన్.మూర్తి, ముక్క పైడిరాజు, నరవ హేమంత్, దయానంద్, వాడపల్లి మహేష్, రాంబాబు, రాపర్తి గణేష్, పట్నాయక్, చంద్రశేఖర్, బాబ్జీ, మంద గౌరి లక్ష్మీ, విజయలక్ష్మి, రజినీ, భాను తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ హెచ్చరిక- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బోయిన కుమారి సూచన**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 26**:రాబోయే మూడు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు, తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ బోయిన కుమారి సూచించారు.వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా 28వ తేదీ అర్ధరాత్రి లేదా 29వ తెల్లవారుజామున తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని వెల్లడించిన ఆమె, ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మట్టి ఇళ్లు లేదా పూరి గుడిసెల్లో నివసించే వారు సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, వాగులు, చెరువులు, చెట్లు,తీర ప్రాంతాలకు దూరంగా ఉండాలని, చేపల వేటకు వెళ్లకూడదని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి వెళ్లరాదని ఆమె స్పష్టం చేశారు.ఏదైనా సమస్య తలెత్తిన పక్షంలో తక్షణమే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని, ప్రజల ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా అధికారులు నిరంతరం ప్రజలతో సంబంధం ఉంచాలని ఎంపీపీ బోయిన కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు

- వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు శుభారంభం
- ప్రజల సొత్తు అయిన మెడికల్ కాలేజీలను కాపాడుకుందాం వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 26** :ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రజల సొత్తు, వాటిని ప్రైవేటీకరించాలనే కూటమి ప్రభుత్వ యత్నాలను అడ్డుకోవాలని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైస్‌ఆర్సిపి ఇన్‌చార్జ్ వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్య హక్కు లను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

వైఎస్‌ఆర్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం భాగంగా ఆదివారం విశాఖ పట్నం 34వ వార్డులో ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై, ప్రజలతో కలసి సంతకాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు, కాలేజీలు ప్రజల ఆస్తి. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు, పిపిపి ముసుగులో జరుగు తున్న ప్రైవేటీకరణను ప్రజా శక్తితో అడ్డుకోవాలి అని అన్నారు. రాష్ట్రం నలుమూలలా గ్రామస్థా యి వరకు 45 రోజులపాటు ఈ సంతకాల సేకరణ కొనసాగుతుందని వివరించారు.

ఈ కార్యక్రమాన్ని వైఎస్‌ఆర్సిపి విద్యార్థి విభాగం విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గరికిన వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, స్థానిక నాయకులు లండ రమణ, లింగం శ్రీను, దూడ అప్పారావు, కారి దానియమ్మ, సిహెచ్. జ్యోతి, పిల్లి సత్తిబాబు, గాలి పార్వతి, కేబుల్ చిన్న, నర్సింగరావు, దుర్గారావు, యు. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు, ప్రజా సంఘాలు, రాజకీయ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం ఈ కార్యక్రమానికి విశేష ఆకర్షణగా నిలిచింది.

